

సంపుటి :02 సంచిక :226 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 05, నవంబర్ 2025





# దేదీప్యమానం

05

- కోట గుళ్ల దీపోత్సవం
- శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం
- ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం
- ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయం



# ప్రమాదం మానవ తప్పిదం

## చిన్న నిర్లక్ష్యం.. అమాయకుల ప్రాణాలు ఫణం

### కర్నూల్ యాక్సిడెంట్ వెనుక డ్రంక్ అండ్ డ్రైవ్

- చేవెళ్ల ప్రమాదం వెనుక అతివేగం.. ఓవర్‌లోడ్
- కొత్తపల్లి విషాదం వెనుక గుంతలమయమైన రహదారి
- మేజర్ ప్రమాదాలన్నింటి వెనక నిబంధనల ఉల్లంఘన
- కళ్లుతెరవకుంటే.. ముమ్ముందు మరిన్ని ఘటనలు

02

రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజాగా సంభవించిన రోడ్డు ప్రమాదాల వెనుక డ్రంక్ అండ్ డ్రైవింగ్, బస్సుల్లో భద్రతా ప్రమాణాల ఉల్లంఘన, ఓవర్ లోడింగ్ , మితిమీరిన వేగమే కనిపిస్తున్నది. ఎవరో చేసిన తప్పుకు అమాయక ప్రాణాలు బలయ్యాయి. ఆర్టీఏ అధికారులు, పోలీసులు ఇప్పటికైనా స్పందించి భద్రతా ప్రమాణాలు పాటించని వాహన యజమానులపై ఉక్కుపాదం మోపాల్సి ఉంది. ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాల్సింది. ప్రయాణికులు కూడా తాము ఎంచుకున్న ప్రయాణంలో భద్రతా ప్రమాణాలు పాటించడం శ్రేయస్కరం. వీలైనంత వరకు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగిచండం మంచిది. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించినప్పుడు భద్రతా ప్రమాణాలు చూసుకోవాలి.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

- అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఊరూరా కరపత్రాలు పంచాలి
- ఆర్టీఏ శాఖకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

03

# అడవిలో సుడిగాలి ప్రళయం!

- లెంకలగడ్డ అడవిలో ప్రకృతి ప్రకోపం
- టోర్నడో తరహా వీచిన గాలులు
- రెండు కిలోమీటర్ల మేర నేలకొరిగిన భారీ వృక్షాలు

05

* 20 ఎకరాల వ్యవసాయ పంటలు సర్వ నాశనం
* భయాందోళనలో అటవీ ప్రాంత ప్రజలు






# జాకారం గురుకులంలో జోనల్ లెవెల్ క్రీడలు

- హాజరుకానున్న మంత్రులు సీతక్క, పొంగులేటి, అడ్లూరి
- పాల్గొననున్న 935 మంది క్రీడాకారులు
- వివరాలు వెల్లడించిన ములుగు డీసీఓ డాక్టర్ వెంకటేశ్వర్లు



అక్షర దర్బార్, ములుగు : ములుగు జిల్లా జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ లెవెల్ క్రీడా పోటీలు గురువారం ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా డిసిఒ డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కాలేశ్వరం జోన్‌కు చెందిన 11 గురుకుల విద్యాసంస్థల నుండి అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో సుమారు 935 మంది విద్యార్థులు మూడు రోజులపాటు పాల్గొంటారని తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎస్పీ శబరిష్ తదితరులు హాజరవుతారని చెప్పారు. క్రీడాకారులకు భోజనం, వసతి, వైద్య సేవలు వంటి అన్ని సౌకర్యాలు కల్పించామని, మూడు రోజులపాటు మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి డిసిఓ గోల్కొండ బిక్షపతి, క్రీడల ఇన్‌చార్జి పీడీ వెంకట రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పూజలు



అక్షర దర్బార్ వెంకటాపూర్ : వెంకటాపూర్ మండల కేంద్రంలోని స్థానిక గుడియమ్మ దేవత కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పుట్టకు పాలు పోశారు. ఈ సందర్భంగా భక్తులు పసుపు కుంకుమలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టెంకాయల సమర్పించి వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గుడిమ ప్రాంతంలో భక్తుల సందడి వాతావరణం నెలకొంది.



అక్షర దర్బార్ Voice of the people





- ఏపీలోని కర్నూలు జిల్లాలో గత నెల 24న జరిగిన వేమూరి కావేరీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు మంటలు అంటుకుని బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరికొంత మంది క్షతగాత్రులయ్యారు. ప్రమాదం వెనుక కారణం అంతకముందు ఫుల్లుగా మద్యం తాగిన యువకుడు బైక్ నడుపుతూ కిందపడి, తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. రోడ్డుపై ఉన్న ఆ బైక్ను చూసుకోకుండా బస్సు డ్రైవర్ వెళ్లడంతోనే ప్రమాదం సంభవించింది.
- వరుడి ఇంట్లో రిసెప్షన్ ముగించుకుని వధూవరులతో వస్తున్న వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో వధువు బంధువులు ముగ్గురు తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతిచెందారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటన గత నెల 31న హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో జరిగింది.
- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు డ్రైవర్లు సహా 19 మంది ప్రయాణికులు మరణించగా.. బస్సులోని పలువురు తీవ్రంగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ నెల 3న ప్రమాదం సంభవించింది.

# ప్రమాదం
# మానవ తప్పిదం

- చిన్న నిర్లక్ష్యం.. ప్రాణాలు ఫణం
- కర్నూల్ యాక్సిడెంట్ వెనుక డ్రంక్ అండ్ డ్రైవ్
- చేవెళ్ల ప్రమాదం వెనుక అతివేగం.. ఓవర్ లోడ్
- కొత్తపల్లి విషాదం వెనుక గుంతలమయమైన రహదారి
- మేజర్ ప్రమాదాలన్నింటి వెనుక నిబంధనల ఉల్లంఘన
- కళ్లుతెరవకుంటే.. మున్ముందు మరిన్ని ఘటనలు

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజాగా సంభవించిన రోడ్డు ప్రమాదాల వెనుక డ్రంక్ అండ్ డ్రైవింగ్, బస్సుల్లో భద్రతా ప్రమాణాల ఉల్లంఘన, ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగమే కనిపిస్తున్నది. ఎవరో చేసిన తప్పుకు అమాయక ప్రాణాలు బలయ్యాయి. ఆర్టీఏ అధికారులు, పోలీసులు ఇప్పటికైనా స్పందించి భద్రతా ప్రమాణాలు పాటించని వాహన యజమానులపై ఉక్కుపాదం మోపాల్సి ఉంది. ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాల్సింది. ప్రయాణికులు కూడా తాము ఎంచుకున్న ప్రయాణంలో భద్రతా ప్రమాణాలు పాటించడం శ్రేయస్కరం. వీలైనంత వరకు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించడం మంచిది. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించినప్పుడు భద్రతా ప్రమాణాలు చూసుకోవాలి.

## కర్నూల్ ప్రమాదం వెనుక

కర్నూలులోజరిగిన ఘోర రహదారి ప్రమాదానికి కారణమైన బస్సుకు సంబంధించి కిటికీలకు ఉన్న ఇనుప కడ్డీల కారణంగానే ప్రయాణికులు బయటకు రాలేక చివరికి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సు లోయర్ బెర్తుల కిటికీల మధ్యలో వాలుగా ఇనుప కడ్డీలు ఉండడంతో చాలామంది ప్రయాణికులు కిటికీల అద్దాలు బద్దలుకొట్టినా బయటకు రాలేకపోయినట్లు అంచనా వేశారు. కిటికీకి అడ్డంగా ఉన్న ఇనుపకడ్డీల మధ్య ఉన్న చిన్న మార్గం నుంచి అతికష్టం మీద బయటకు వచ్చామని వివరించారు. కాస్త లావుగా ఉండేవారు బయటకు వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ప్రమాదం వెనుక కారణం అంతకముందు ఫుల్లుగా మద్యం తాగిన యువకుడు బైక్ నడుపుతూ కిందపడి, తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. రోడ్డుపై ఉన్న ఆ బైక్ను చూసుకోకుండా బస్సు డ్రైవర్ వెళ్లడంతోనే ప్రమాదం సంభవించింది. ఒకరు మద్యం తాగి రోడ్డుపైకి బైక్ నడపం వల్ల, అతని ప్రాణంతో పాటు మరో 19 మంది ప్రాణాలూ బలయ్యాయి.

## - కొత్తపల్లి ప్రమాదం వెనక

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి రోడ్డ ప్రమాదం వెనుక రహదారి బాగా లేకపోవడం వల్లేనని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు.

## - చేవెళ్ల ప్రమాదం వెనుక

చేవెళ్ల బస్సు ప్రమాదంపై ఆర్టీసీ వివరణ ఇచ్చింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొంది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్సు డ్రైవర్ గానీ కారణం కాదని స్పష్టం చేసింది. బస్సు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని, డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్లు తేలిందని స్పష్టం చేసింది. మరోవైపు టిప్పర్ సామర్థ్యం 30 టన్నులు కాగా, ప్రమాదం సంభవించిన సమయంలో టిప్పర్లో 50 నుంచి 60 టన్నుల వరకు కంకర ఉండటం ప్రమాద తీవ్రతను పెంచింది. టిప్పర్ ఢీకొని మరణించిన వారికంటే, బస్సులో కంకర పడి, దానిలో కూరుకుపోయి మరణించిన వారి సంఖ్య ఎక్కువ.

## - ఫిట్ నెస్ తప్పనిసరి

బస్సులు, వాహన యాజమానులు, డ్రైవర్లు ప్రతి ట్రిప్‌కు ముందు, తర్వాత పూర్తిగా ఫిట్నెస్ చూసుకోవాలి. బ్రేకులు, స్టీరింగ్, టైర్లు, లైట్లు పనిచేస్తున్నాయా లేదా అనేది నిర్ధారించుకోవాలి. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మెయింటెనెన్స్ చేయించాలి. తనిఖీలలో గుర్తించిన లోపాలను ఆలస్యం చేయకుండా వెంటనే సరిచేయించాలి. వాహనాల్లో తగినన్ని అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలి. వాటి వాలిడిటీ చెక్ చేయాలి. బస్సులు, వ్యాన్లలో అత్యవసర ద్వారాలు, కిటికీలు సులభంగా తెరుచుకునేలా ఉండాలి. అద్దాలను పగలగొట్టడానికి ప్రతి కిటికీ వద్ద సేఫ్టీ హ్యామర్లు ఉంచాలి.

## - ఓవర్ స్పీడ్ పై కట్టడి అవసరం

వాహన యాజమాన్యాలు జీపీఎస్ వ్యవస్థలను వినియోగించి వాహనాల స్థానం, వేగం, డ్రైవర్ పనితీరును నిజ సమయంలో పర్యవేక్షించాలి. అధిక వేగంతో వెళ్తున్నప్పుడు డ్రైవర్‌ను హెచ్చరించే అలారం వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రమాదాలకు కారణమయ్యే బ్లైండ్ స్పాట్‌లను తగ్గించేందుకు యంత్రాంగం పెద్ద రియర్-వ్యూ మిర్రర్స్ లేదా డిటెక్షన్ సిస్టం ఏర్పాటు చేయాలి. ఆర్టీఏ శాఖ ప్రధాన మార్గాల్లో తనిఖీలు నిర్వహించాలి. స్పీడ్ గన్స్ ద్వారా ఓవర్ స్పీడ్ వెళ్లే వాహనాలను గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలకు భారీగా జరిమానా విధించాలి. అవసరమైతే అన్ని రకాల లైసెన్సు రద్దు చేయాలి.

## - డ్రైవర్ల పాత్ర కీలకం

డ్రైవర్లకు సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులు, అత్యవసర పరిస్థితులలో వ్యవహరించాల్సిన తీరుపై యాజమన్యాలు నిరంతర శిక్షణ ఇవ్వాలి. వారికి తరచూ వైద్య పరీక్షలు చేయించి ఫిట్నెస్ చెక్ చేయాలి. దృష్టి, వినికిడి సామర్థ్యం ముఖ్యం. మూర్ఛ, రక్తపోటు వంటి ప్రమాదకర పరిస్థితులు లేవని నిర్ధారించుకోవాలి. డ్రైవర్లు అలసిపోకుండా చూసుకోవాలి. సుదీర్ఘ ప్రయాణాల కోసం తగిన విశ్రాంతి సమయాన్ని పాటించాలి. మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలి.

# సిరికొండ పరామర్శ..



అక్షర దర్బార్, శాయంపేట : మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి శాయంపేట మండల కేంద్రంలో సీనియర్ ఉద్యమ నాయకుడు, తెరాస మాజీ మండల అధ్యక్షుడు బలిజ నరసింహారావును ఆత్మీయంగా కలసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తర్వాత ఇటీవల ప్రమాదానికి గుర్రైన టీఆర్ఎస్ నాయకుడు రాజమహమ్మద్, ఆయన భార్య ఫౌజియాలను కూడా పరామర్శించారు. అడవి పంది ఢీకొనడంతో బైక్ ప్రమాదంలో గాయపడిన దంపతులను హనుమకొండలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, బగ్గి రమేష్, పొడిశెట్టి గణేష్, నిమ్మల మహేందర్, దుంపల మహేందర్, పల్లెబోయిన సారయ్య, అరికిళ్ల విజయ్, కరుణాకర్, ప్ర

# ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం

అక్షర దర్బార్, భూపాలపల్లి : కార్తీక పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి మంజూరునగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకటరమణా రెడ్డి, జ్యోతి దంపతులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం భక్తులకు నారాయణ రావు, శ్రీనివాస్, రవి, నాగేశ్వరరావు, ముత్యాలరావు తదితరులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.





# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

- అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఊరూరా కరపత్రాలు పంచాలి
- ఆర్టీఏ శాఖకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు



అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన ర్యాలీలు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీఏ శాఖను ఆదేశించారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ నాన్ అఫీషియల్ మెంబర్స్‌తో బుధవారం హైదరాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్లోట నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెలలో నిర్వహించబోయే రోడ్ సేఫ్టీ మాసంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కర్నూల్, చేవెళ్ల బస్సు ప్రమాదాలు జరిగిన తీరును మంత్రి గుర్తుచేశారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు సంభవించకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకునేలా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించి కరపత్రాలు పంచిపెట్టాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై స్కూల్లుమ కాలేజీలు, విద్యా సంస్థల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ. లక్ష 50 వేలు వరకు అందిస్తున్న ఉచిత చికిత్స పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. దేశంలో సగటున 1317 రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే, అందులో ప్రతిరోజు 477 మరణాలు సగటున సంభవిస్తున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు తెలవాలంటే విద్యార్థి దశ నుండి ప్రవర్తన ముఖ్యమైందని అందులో భాగంగా ఆక్టివ్, బ్లీడింగ్, కంట్రోల్ ప్రోగ్రాం అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ నాన్ అఫీషియల్ మెంబెర్స్ (ఆర్టీఏ మెంబర్) పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## పాకాల కొత్తగూడ ఎస్సై ఇమ్మడి రాజకుమార్



అక్షర దర్బార్, కొత్తగూడ : రాజీ మార్గమే రాజ మార్గమని లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకొని ప్రశాంతమైన జీవితం గడపాలని పాకాల కొత్తగూడ ఎస్సై ఇమ్మడి రాజకుమార్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడారు. ఈనెల 14, 15 తేదీలలో మహబూబాబాద్ కోర్టులో మెగా స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని కొత్తగూడ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైభవంగా తులసీ దామోదర కళ్యాణం

## సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలంలోని నైన్‌పాక గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నవగ్రహాల ఆలయ ప్రాంగణంలో శ్రీ రామకృష్ణ పరమహంస ట్రస్ట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో తులసి–దామోదర కళ్యాణం మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై భక్తులతో కలిసి కళ్యాణం నిర్వహించారు.
గ్రామంలో ఒకే చోట నవగ్రహాలయం, రామాలయం, పోచమ్మ ఆలయం, హనుమాన్ ఆలయం నిర్మించడం విశేషమని వారు పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, ఊరేగింపు, కోలాటలతో భక్తులు ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో రామకృష్ణ పరమహంస ట్రస్ట్ రామదాసు నరేంద్ర స్వామి, మార్కండేయ స్వామి, అర్చకులు పెండ్యాల ప్రభాకర చారి, మియాపురం రమేష్ చారి పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

## ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదం

అక్షర దర్బార్, హైదరాబాద్ : ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనుమతించే ఆర్డినెన్స్ కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదం తెలిపారు. సంబంధిత దస్త్రంపై ఆయన మంగళవారం సంతకం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టాన్ని ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ 2018, పురపాలక చట్టం 2019లను సవరిస్తూ ఆర్డినెన్స్ జారీకి నిర్ణయం తీసుకుంది. అదే నెల 24న దీన్ని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపింది. ఆయన న్యాయసలహా తీసుకొని తాజాగా ఆమోదం తెలిపారు

# విద్యారంగ అభివృద్ధికి చొరవ చూపాలి




అక్షర దర్బార్, నర్సంపేట: విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వాలు చొరవ చూపాలని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి అన్నారు. నర్సంపేట బాలాజీ మహిళా పీజీ, డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్ల అది వెనుకబడిపోతుందన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు కలిసివచ్చి ఉద్యమించాలన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన జిల్లా అధ్యక్షుడు కాగిత యాకయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్, ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, రామ్ రాజ్, ఆకుల గోవింద రావు, కొర్ర సారయ్య, జి.ఉప్పలయ్య, తంగెళ్ల సుదర్శన్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# ‘కార్తీక పున్నమి పారవశ్యం

- ఉమ్మడి జిల్లాకు ఆధ్యాత్మిక శోభ
- భక్తజన సంద్రంగా ప్రముఖ ఆలయాలు
- కార్తీక దీపాలు వెలిగించిన మహిళా భక్తులు

అక్షరదర్బార్, వరంగల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తులు పూజలు చేస్తున్నారు. మహిళ భక్తులు తమ సమీపంలోని జల వనరుల వద్దకు వెళ్లి కార్తీక దీపాలు వెలిగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడి, రామప్ప, కాళేశ్వరం, పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. తమ ఇష్టదైవాలను మొక్కుకున్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు
- ముగ్గురు మావోయిస్టులు మృతి

అక్షరదర్బార్, బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా అనారం– మర్రిమల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందని సమాచారం అందుకున్న పోలీస్ ఉన్నతాధ ◌ికారులు ఆ ప్రాంతానికి భారీగా భద్రతా దళాలను మోహరింపజ ◌ేశారు. జవాన్లు ఆ ప్రాంతాన్ని గాలిస్తుండగా మావోయిస్టులు తారసపడి కాల్పులకు దిగారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. సుమారు అరగంట పాటు రెండు వైపులా నుంచి భీకర పోరు సాగింది. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు అక్కడి నుంచి పారిపోయారు. జవాన్లు అనంతరం ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో ముగ్గురు నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో ఆయుధాలను గుర్తించారు. మావోయిస్టుల వివరాలు సేకరిస్తున్నామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.



# జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి**

అక్షర దర్బార్, హైదరాబాద్: జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో రెడ్ల నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడిన ఆయన, ఈడబ్ల్యూఎస్ వర్గాలు విద్యా, ఉద్యోగావకాశాలు మరియు సంక్షేమ పథకాలలో వెనుకబడి ఉన్నాయని తెలిపారు. ఓసీ వర్గాల ఐక్యతతో తమ హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TET)లో మార్కులను 90 నుంచి 75కి తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ ఖాళీలను బ్యాక్‌లాగ్ ద్వారా భర్తీ చేయాలని, ఓసీలకు వయోపరిమితి సడలింపులు కల్పించాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేసిన ఆయన, 2026 జనవరిలో ఒక లక్ష మందితో “ఓసీ గర్జన సభ” నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏనుగు సంతోష్ రెడ్డి, అప్పమ్మగారి రామిరెడ్డి, బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, భుట్టంగారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

అక్షర దర్బార్, నర్సంపేట: మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన ఆముదాల భాగ్యలక్ష్మి –లక్ష్మీనారాయణ దంపతుల కూతురు ప్రహర్ష ఎంబీబీఎస్ సీటు సాధించడంతో బీఆర్ఎస్ గ్రామపార్టీ ఆధ్వర్యంలో ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం మాట్లాడుతూ, “ప్రహర్ష మరింత ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప డాక్టర్‌గా మారి పేదలకు సేవలు అందించాలని” ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గడ్డం కొమురయ్య, బండారి శ్రీలత–రమేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మోటూరి రవి, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు దుడేల ప్రకాశ్ పాల్గొన్నారు.

# యోధుల చరిత్రను విస్మరించడం తగదు

- ఎస్సారెస్పీ రెండవ దశకు బీఎన్ రెడ్డి పేరు పెట్టాలి
- ఏఐకేఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి



అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను ప్రభుత్వం గుర్తించకపోవడం తగదని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ఆయన పేరు ఎస్సారెస్పీ రెండవ దశకు పెట్టాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాను బి.ఎన్.రెడ్డి జిల్లాగా మార్చి, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల 19న ఇందిరాపార్క్‌లో జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి అల్లుడు మల్లు కపోతం రెడ్డి ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు వస్కుల సైదమ్మ పోతుకంటి కాశి తదితరులు పాల్గొన్నారు.





# భక్తజనసంద్రం.. రామప్ప దేవాలయం

- వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు
- ఆలయాల్లో భక్తుల పూజలు
- రామప్పల్లో భక్తుల సందడి

అక్షర దర్బార్, వెంకటాపూర్ – నవంబర్ 5: కార్తీక మాసం సందర్భంగా రామప్ప దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. వేకువజామునే భక్తులు రామలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయం అంతా “ఓం నమః శివాయ”, “హర హర మహాదేవ” నినాదాలతో మార్మోగింది. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోయాయి.

## మారేడు చెట్టు కింద దీపోత్సవ వెలుగులు

కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు మారేడు చెట్టు కింద దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. వత్తులు వేసి దీపాలను వెలిగిస్తూ శివలింగానికి టెంకాయలు సమర్పించారు. అనంతరం నందీశ్వరుని చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు.

## పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు

భక్తుల రాకతో ఏర్పడిన రద్దీని నియంత్రించేందుకు ఎస్సై చల్లరాజు ఆధ్వర్యంలో పోలీసులు, మహిళా సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పూజల అనంతరం భక్తులు కుటుంబాలతో కలిసి రామప్ప గార్డెన్‌లో సేదతీరారు.

# కృత్రిమ కాలు అందజేత



అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఎర్రెల్లి కరుణాకర్‌కు ఆలయ ఫౌండేషన్ సహకారంతో కృత్రిమ కాలు అందజేశారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన కరుణాకర్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తికి స్పందించిన ఫౌండేషన్ మార్గదర్శకుడు, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి చొరవతో శ్రీ భగవాన్ మహావీర్ ట్రస్ట్, హైదరాబాద్ వారి సౌజన్యంతో జైపూర్ ఫూట్ బుధవారం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు వెలిదండి సుమలత, పరికిపండ్ల వేణు, కీర్తి నాగార్జున సహకరించారు. గత పదేళ్లుగా ఆలయ ఫౌండేషన్ విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో సేవలందిస్తూ, తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య క్యాంపులు, వికలాంగులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రతినిధులు తెలిపారు. కృత్రిమ కాలు అవసరమున్నవారు 9490133650 నంబర్‌ను సంప్రదించవచ్చని ఫౌండేషన్ తెలిపింది. నరహరి అందించిన సేవకు కరుణాకర్, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాలలో కల్తీ దందా

- అనారోగ్యం బారిన పట్టణ ప్రజలు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం






అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో కల్తీ దందా విస్తరిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతోంది. నూనె, అల్లం పేస్ట్, జిలకర, లవంగాలు, మిరియాలు, సొంటి వంటి నిత్యావసర వస్తువులను నకిలీ రూపంలో తయారు చేసి మార్కెట్‌లోకి పంపిస్తున్నారని స్థానికులు తెలిపారు. రాజిపేట శివారులో ఈ ఉత్పత్తులు తయారవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. బ్రాండ్ పేరు లేకుండా, ఎక్స్ పైరీ డేట్ లేకుండా చిన్న ప్యాకెట్లలో తయారుచేసి టోకు వ్యాపారుల ద్వారా గ్రామీణ దుకాణాలకు చేరుస్తున్నారని సమాచారం. వీటిని వాడినవారు జీర్ణ సమస్యలు, చర్మ వ్యాధులు, శ్వాస ఇబ్బందులతో బాధపడుతున్నారని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. “ఇలాగే కొనసాగితే పరకాల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతుంది” అని స్థానికులు హెచ్చరించారు.

# సీసీఐ నిబంధనలు సడలించాలి

- తక్షణమే స్లాట్ బుకింగ్ రద్దు చేయాలి
- సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్




అక్షర దర్బార్, చిట్యాల: పత్తి రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సిసిఐ నిబంధనలను సడలించి స్లాట్ బుకింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన ₹8100 మద్దతు ధర రైతులకు అందడం లేదన్నారు. 10–15% తేమ ఉన్న పత్తిని తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ, ప్రతి ట్రాలీ నుంచి 20 కిలోల పత్తిని “తరుగు” పేరుతో తీసుకుంటున్నారని విమర్శించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను సిసిఐ విధానాలు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మల్లేష్ తెలిపారు. ఎల్1, ఎల్2, ఎల్3 జాబు వర్క్ అలాట్మెంట్, స్లాట్ బుకింగ్, ఒక ఎకరానికి ఏడు క్వింటాల పరిమితిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 20% తేమ ఉన్న పత్తికీ ₹8100 మద్దతు ధర చెల్లించి, రైతులు పండించిన పత్తిని మొత్తం కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రెండు మిల్లులలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, లేకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నూరు డానియల్, అంకుష్ శంకర్ పాల్గొన్నారు.

# నల్ల నర్సింహుల ఆశయ సాధనకు కృషి చేయాలి

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి

అక్షర దర్బార్, నల్లబెల్లి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నేత నల్ల నర్సింహుల ఆశయాలను సాధించేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. నల్ల నర్సింహుల 32వ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, నల్ల నర్సింహులు భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీ నిర్మూలన కోసం సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. పేదల కోసం పోరాడిన నర్సింహుల ఆశయాలు నేటికీ సార్థకమవలసిన అవసరం ఉందన్నారు. బహుజన వర్గాలపై జరుగుతున్న దోపిడీ, విద్యా–ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం కొనసాగుతుందన్న ఆయన, యువత న్యాయసమాజం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కుమార్, నాయకులు కోల లింగయ్య, బొద్దుల నరసయ్య, ముస్తఫా, జక్కుల నర్సింహస్వామి, రవిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# దేదీప్యమానం కోటగుళ్ల దీపోత్సవం

- శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం
- ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం
- ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయం

అక్షరదర్బార్, గణపురం: కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోటగుళ్లు దేదీప్యమానంగా భక్తులకు దర్శమిచ్చాయి. గణపేశ్వరాలయం కోట గుళ్లు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి. మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి దీపో త్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల ధరలు వచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్క రించుకొని 21వేల దీపాలను వెలిగించారు.  మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మ హిళల సహకారంతో దీపోత్సవ కార్యక్ర మాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది.

**- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు.**

గణపేశ్వరాలయం కోటగుల్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.







# అడవిలో సుడిగాలి ప్రళయం..!

- లెంకలగడ్డ అడవిలో ప్రకృతి ప్రకోపం
- టోర్నడో తరహా వీచిన గాలులు
- రెండు కిలోమీటర్ల మేర నేలకొరిగిన భారీ వృక్షాలు
- 20 ఎకరాల వ్యవసాయ పంటలు సర్వ నాశనం
- భయాందోళనలో అటవీ ప్రాంత ప్రజలు

అక్షర దర్బార్, కాటారం : కొన్నాళ్ళుగా పచ్చగా ప్రశాంతంగా ఉన్న అడవిలో అలజడి రేగింది.ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఆ అడవి అతులాకుతలమయ్యింది.అసలేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఆ ప్రాంత ప్రజల వంతు కాగా బిక్కు బిక్కు మంటూ గడపాల్సిన పరిస్థితి ఆ ప్రజలకు ఎదురైంది.అసలు వివరాల్లోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామ శివారులోని గోదావరి పరివాహక ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా సుడి గాలులు చెలరేగాయి.గోదావరి తీరంలో సుమారు 100 నుండి 300  మీటర్ల ఎత్తు తో ఈ వాటర్ స్పౌట్ బీభత్సం సృష్టించినట్లుగా తెలుస్తోంది.అక్కడి నుండి గోదావరి తీరం మీదుగా పంట చేనుల్లోకి వచ్చి ఆ పక్కనే ఉన్న అడవిలోకి వెళ్లి ప్రళయ తాండవం సృష్టించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. టోర్నడో తరహాలోనే ఈ సుడిగాలి బీభత్సం సృష్టించగా ఆ ప్రాంతంలోని చేను చెలక,చెట్లు చెనక,అడవీలోని భారీ వృక్షాలు సైతం అతలాకుతలమయ్యాయి. ఈ ఘటనలో లెంకలగడ్డ పరిధిలో సుమారు 20 ఎకరాల మేర పత్తి, మిర్చి పంటలకు నష్టం వాటిల్లగా రెండు కిలోమీటర్ల పొడవున అడవిలోని చెట్లు నేలకొరిగాయి.గతేడాదిలో ములుగు జిల్లాలో ఇదే తరహా గాలులు బీయగా పెద్ద మొత్తంలో ప్రకృతికి నష్టం వాటిల్లింది.

### గాలుల తాకిడికి ఎగిరిపడ్డ రైతులు

ఒక్కసారిగా చోటు చేసుకున్న సుడి గాలుల బీభత్సానికి ఆ ప్రాంతంలో పంట చేలల్లో పనులు చేసుకుంటున్న రైతులు ఎగిరి పడ్డారు. అత్యంత వేగంతో వస్తున్న గాలి ప్రవాహానికి ఏం చేయాలో తోచలేదని గాలి తాకిడికి తామంతా  ఎగిరి పడ్డామని రైతులు చెప్పుకొస్తున్నారు. పంట పొలాల్లో ఉన్న ఓ ఎద్దుల బండి ఈ టోర్నడో తరహా గాలికి పైకి ఎగిరి కిందపడడంతో పూర్తిగా ధ్వంసం అయ్యింది. అలాగే అడవిలో పశువులను మేతకు మేపేందుకు గానూ ఆ సమయంలో పశువుల కాపరి వెళ్లగా తన చుట్టూ పెద్ద పెద్ద వృక్షాలు పడుతుండంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకు జీవుడా అంటూ బయటపడ్డాడు.

### భయం గుప్పిట్లో అటవీ గ్రామాలు

భూపాలపల్లి జిల్లాలో సుడిగాలుల రూపంలో ప్రకృతి ప్రళయ తాండవం ఆడగా ఆ పక్కనే ఉన్న అటవీ ప్రాంత ప్రజలు భయం గుప్పిట్లో బ్రతుకీడిస్తున్నారు. సంబంధిత అధికారులు ఆ సుడిగాలుల బీభత్స కారణాలు తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.



# డివిజన్ వ్యాప్తంగా వేడుకలు


అక్షర దర్బార్, నర్సంపేట/దుగ్గొండి : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రముఖ ఆలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అశేష భక్తజనంతో అంగరంగ వైభవంగా ప్రత్యేక అభిషేక అర్చనలు, ఉసిరి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం



6:30 నిమిషాల నుంచి ఆకాశదీప దర్శనం చేసుకున్నారు .

## తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో అభిషేకం, దీపోత్సవం

అక్షర దర్బార్ మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో ఆలయ కమిటీ చైర్మన్ ముద్రవేని సురేష్, ఆలయ అర్చకులు సంతోష్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రత్యేక పూజలకు నిర్వహించినట్లు తెలిపారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915